
# ప్రతిభార్య

జి.మీరా చంద్రశేఖర్



"రవీ! రేపు నేను- షాపింగ్‌కెళ్ళాలి. దీపావళి వస్తోంది కదా! చాలా ఆర్డర్స్ వచ్చాయి. అవి కాక అప్పటికప్పుడు సెలెక్ట్ చేసుకుని పోయేందుకు వీలుగా ఓ డెబ్బై, ఎనభై సెట్స్ డిజైన్ చేసి, కుట్టించి, హేంగర్స్‌కి పెట్టబోతున్నానీసారి..." ఉత్సాహంగా చెప్పింది నిశిత.

"ఆల్‌రైట్! రేపు పిల్లల్ని స్కూల్నించి తీసుకొచ్చే బాధ్యత నాదని చెప్పకనే చెప్తున్నావన్నమాట."

"ఇంటి పని, వంటపని నీ ప్లస్ పిల్లల బాధ్యత కాక నా బిజినెస్...ఎటువంటి విసుగూ విరామం లేకుండా చేస్తున్నాను కదా?! అప్పుడప్పుడు కాస్త సాయం చేయడానిక్కూడా...."


"నో...నో...నిన్ను ఊరికే ఆట పట్టిస్తున్నాను.సరే! ఎన్ని గంటలకెళ్తున్నావు నిశీ?"

"ఎప్పటిలాగే...లంచ్ తర్వాత-ఒంటిగంటకి. రావడానికి ఐదు, ఐదున్నర అవుతుందిగా..."

రవి, నిశిత, తొమ్మిదేళ్ళ కూతురు సంహిత, ఏడేళ్ళ సుచరిత-అదీ వాళ్ళ ఫ్యామిలీ.

పెళ్ళై పదమూడేళ్ళైపోయాయి. మొదట్లో సంతోషంగా, వాళ్ళ జీవితాల్లోకి పిల్లలొచ్చాక యమా బిజీగా...సంవత్సరాలన్నీ కాలగర్భంలోకి దొర్లిపోయాయి ఒకదాని తర్వాత ఒకటిగా...సాధారణంగా అన్ని కుటుంబాల్లో ఉండే చిన్న చిన్న వాదాలూ, పెద్ద పెద్ద వివాదాలూ, పొరపొచ్చాలూ వీళ్ళిద్దరి మధ్యా చోటు చేసుకుంటూనే వున్నా, ఆల్ రౌండ్‌గా వాళ్ళది హేపీ మారీడ్ లైఫ్. ఇంటర్నేషనల్ కన్ఫెక్షనరీ కంపెనీలో మార్కెటింగ్ ఎగ్జిక్యూటివ్ రవి. నిశిత సైకాలజీలో పోస్ట్ గ్రాడ్యుయేట్. అవడానికి ఎరేంజ్డ్ మారేజ్ అయినా, పెళ్ళి చూపుల్లో మాట్లాడుకున్న కాస్త లోనే ఒకర్నొకరు బాగానే అంచనా వేసుకున్నారు.

తెలివైనది, నిర్దిష్టమైన ఆలోచనలు, అభిప్రాయాలు గలది అనీ కొంత మొండితనం బోల్డంత ఆత్మవిశ్వాసం గల అమ్మాయి అనీ



తణుకు లయన్స్, లయనెస్ క్లబ్‌ల ఆధ్వర్యంలో ఇటీవల జరిగిన ఒక కార్యక్రమంలో లయన్స్ గవర్నర్ శ్రీ గుత్తా సుబ్బారావుగారికి శ్రీమతి చిట్టూరి వరలక్ష్మి లయన్స్ హాస్పిటల్‌కి కంటి ఆపరేషన్ చేసే పరికరాన్ని అందచేస్తున్న కుమారి ఎస్. శిరీషవాణి (రిటైర్డ్ హిందీ పండిట్). ఈమె తన తండ్రి పేర ఈ పరికరాన్ని అందచేశారు. లయనెస్ క్లబ్ అధ్యక్షురాలు టి. శంకరి, కార్యదర్శి కె. వాణీ ప్రభాకరి, సహకార్యదర్శి వి. జగదీశ్వరి గార్లని కూడా చిత్రంలో చూడవచ్చు.

గ్రహించాడు.

అబ్బాయి ఇంటెలిజెంట్. స్మార్ట్‌గా వున్నాడు. విశాల దృక్పథం. ఈజీగోయింగ్ నేచర్ అనీ, చాలా ఫెక్సిబుల్ కేరెక్టర్ అనీ అనుకుంది నిశిత.

క్షణాల్లో అంతా సెటిలైపోయింది. నెల తిరక్కుండానే వాళ్ళ పెళ్ళైపోయింది. పెళ్ళైన మొదటి మూడేళ్ళూ మూడు హోటళ్ళూ(అంటే భర్తతో తనూ టూర్స్‌కి వెళ్ళేదని అర్థం!!!) ఆరు సినిమాలుగా హుషారుగా గడిచిపోయాయి.

మొదట సంహిత, తర్వాత సుచరిత ఒకర్నొకరు తరుముకుంటూ వాళ్ళ జీవితాల్లోకి కనిపించని అడ్డు గోడల్లా రంగ ప్రవేశం చేయడంతో గూడ్సు బండిలా సాగుతున్న వాళ్ళ సంసార జీవితం కాస్తా ఉరుకులూ, పరుగుల సూపర్ ఫాస్ట్ ట్రైన్‌లా మారిపోయింది.

చూస్తుండగా ఆ చంటి పిల్లలిద్దరూ చకచకా పెరిగిపోయి స్కూళ్ళకెళ్ళడం మొదలు పెట్టేయడంతో తనేదైనా వ్యాపకం పెట్టుకోవాలనే తపన మొదలైంది నిశితకి.

వంటపనీ, పిల్లల పెంపకం పని వాళ్ళ మీద వదలకుండా స్వయంగా తనే చూసుకుంటూ, ఆర్థిక స్వాతంత్ర్యం, అది ఇచ్చే మనోబలం కోసం తనేం చేసినా ఇంట్లోనే చేయాలనే ఉద్దేశ్యంతో డ్రెస్ డిజైనింగ్ కోర్స్‌లో చేరింది. ఇంట్లో ఊపిరి సలపని పనులతో సతమతమవుతున్నా కూడా, ఏకదీక్షతో నేర్చుకుంది.

అలా నేర్చుకుని మూడేళ్ళ క్రిందట పెట్టిన డ్రెస్ డిజైనింగ్ షాపుకి మంచి జన మర్యాద, గుర్తింపు వచ్చాయి. త్వరలో లేటెస్ట్ క్రేజ్ అయిన వెస్టర్న్ గార్మెంట్స్ కూఢా ప్రారంభించబోతోంది.

"అరె! ఆలోచనల్లో పడి షాపుకొచ్చిన విషయమే గ్రహించలేదే!"అనుకుంది ఆటో ఆగడంతో...

తనెప్పుడూ తానుల కొద్దీ గుడ్డలు కొనే హోల్‌సేలర్ షాపు మూసేసి ఉండటంతో ప్రక్క షాపువాళ్ళు చెప్పారు. "షాపు ఓనర్ కొడుక్కి కారు ఏక్సిడెంట్ అయిందనీ, అంతకి ముందరి రోజు నుంచే షాపు తెరవలేదనీను. అయ్యో అని అనిపించినా, ఇంత దూరం అనవసరంగా వచ్చినట్లైందే అని ప్రాణం ఉసూరుమంది నిశితకి.

లేసులు, బటన్స్, దారాలు, బకరం క్లాత్ లాంటి చిల్లర షాపింగ్ చేసుకుని ఈసార్నించి ఫోన్ చేసిగానీ బయల్దేరకూడదని నిశ్చయించుకుని, ముప్పావుగంటైనా అవ్వకుండానే తిరుగుముఖం పట్టింది.

ఆటో దిగి మెట్లెక్కి పైకెళ్తూనే ఆ మధ్యాహ్నానికి రెండోసారి వెర్రిముఖం వేయాల్సొచ్చింది నిశితకి. తలుపులకి వేసి ఉన్న తాళం క్లోజప్‌లో కనిపించేసరికి...

హారి దేవుడా! ఈ వేళ నా రోజు బాగున్నట్లు లేదు. ఖర్మ కాకపోతే రవి ఇంట్లోనే ఉంటాడనేగా తను డూప్లికేట్ కీ తీసుకెళ్ల లేదు. గేరేజ్‌లో కారున్నట్లు లీలగా గుర్తు...ఏమో తను సరిగా చూస్తేగా-ఇప్పుడు ఎండలో పడి తనెక్కడికెళ్ళినట్లూ? పిల్లల స్కూల్ వదలడానికింకా గంట టైముందే...ఎప్పుడొస్తాడో ఏమో! చెక్కభజన ఎంతసేపు చేయాలో ఏమిటో...

క్రింది పోర్షన్‌లో ఇంటి వాళ్ళే ఉన్నారు. ఇప్పుడు పోయి వాళ్ళింట్లో కూర్చుందామన్నా ఆ పెద్దాయనా, భార్యా నిద్రపోయే టైం.

సడెన్‌గా పైన సింగిల్ రూంలో అద్దెకుంటున్న లావణ్య గుర్తొచ్చింది. ఈ టైంలో రూంలోనే ఉంటుంది. అదీ టూర్ లేకపోతేనే...మేడ మెట్లెక్కడం మొదలెట్టింది. తనకి బిజినెస్, ఇల్లుతోనే క్షణం తీరిక వుండదు. లావణ్యతోనే కాదు, చుట్టు ప్రక్కల వాళ్ళ ఇళ్లకీ పెద్దగా వెళ్ళదు. లావణ్య ఒక రిఫైన్డ్ ఆయిల్ కంపెనీకి మార్కెటింగ్ కో ఆర్డినేటర్‌గా పని చేస్తోంది. తనూ చాలా బిజీనే.

"హమ్మయ్య! తాళం వేసి లేదు."

"నిద్ర పోవడం లేదు కదా!" అనుకుంటూనే గుమ్మం ముందర తటపటాయిస్తున్న నిశితకి లోపల అలికిడి వినిపించడంతో ధైర్యంగా కాలింగ్‌బెల్ నొక్కింది.

రెండు, మూడుసార్లు నొక్కినా లావణ్య తలుపులు తీయకపోయేసరికి ఆశ్చర్యంగా అనిపించింది. ఇంక వెనుదిరుగుదామా అనుకుంటుండగా లావణ్య తలుపులు తెరిచింది. నిశితని చూస్తూనే షాక్ తిన్నట్లు వెర్రిమొహం పెట్టి, అదోలా అయిన లావణ్యని చూస్తూ "అదేం! అలా వున్నారు? ఒంట్లో బాలేదా?" ఆదుర్దాగా అంటూ చనువుగా తలుపు తోసుకుని లోపలికెళ్ళి, ఆమె నుదుటి మీద చెయ్యేసి చూసింది.

మాట్లాడుతూ, మంచానికటువేపున్న కిటికీ దగ్గర బైటకి చూస్తూ ఎవరో నుంచున్నట్లు లీలగా గమనించి ఎవరో అని అనుకుంటూనే గుర్తొచ్చి, "ఓ! మీ అన్నయ్యగారు ఊర్నించి ఎప్పుడొచ్చారు?" అంటూ పూర్తిగా ఆ వ్యక్తి వేపు తిరిగిన నిశితకి లుంగీ, బనియన్లలో నుంచున్నది రవి అని గుర్తు పట్టడానికి కొంచెం సేపు పట్టింది.

విషపూరిత శరాఘాతం తగిలిన దానిలా చేష్టలు దక్కి నుంచుండిపోయింది...

రవి ఇటు తిరగలేనట్లు బైటకి చూస్తూ శిలలా నుంచుండిపోయాడు. తల పాతాళంలోకి పోయేలాగా వంచుకుంది లావణ్య.

కలలో కూడా ఎన్నడూ ఊహించని ఈ సంభవానికి మెదడు మొద్దుబారిపోయి ఏ భావాలూ, ఆలోచనలూ నిశిత తలలో చోటు చేసుకోలేదు.

కానీ చూస్తుండగా, మ్లానమైన ఆ వదనంలో పెద్దవైన ఆ కళ్లల్లో భర్త చేసిన నమ్మక ద్రోహానికీ, పొడిచిన వెన్నుపోటుకీ, ఆమె ఆత్మాభిమానం ఎంతగా గాయపడినదీ, ఆమె మనసెంత విలవిలలాడుతున్నదీ అన్నవి స్పష్టంగా కనిపించాయి. "ఆమె ఏం మాట్లాడ్డం లేదేమో?"

అన్నట్లు సరిగ్గా అప్పుడే తల ఎత్తి నిశితకేసి చూసిన రవి, లావణ్యల ముఖాలు నల్లగా మాడిపోయాయి. ఒక ఇల్లాలికి ఇంత కంటే పెద్ద షాక్ వేరే ఏదీ ఉండదేమో?

అయినా కూడా నిశిత తన సంస్కారాన్నీ, మనో నిబ్బరాన్నీ కోల్పోవడం గానీ, నోటికొచ్చినట్లు లావణ్యని దూషించడం గానీ చెయ్యలేదు. యాగీ చెయ్యకుండా నిశ్శబ్దంగా తన క్రోధావేశాల్నీ దుఃఖాన్నీ కంట్రోల్ చేసుకోడానికి విశ్వప్రయత్నం చేస్తుండడంతో గమనించిన లావణ్య గిల్టీకాన్షస్ మరి భరించలేక వెక్కి వెక్కి ఏడవడం ప్రారంభించింది.

సైలెన్స్ కెన్ కిల్ అన్న దాని అర్థం ఏమిటో అప్పుడే అనుభవంలోకి వచ్చింది రవికి. భార్య సగటు ఆడదానిలా అరిచి గీపెట్టి, రభస చేసి, బండబూతులు తిట్టి పెద్ద సీన్ క్రియేట్ చెయ్యకుండా అలా నిశ్శబ్దంగా ఉండడం తన ఊహకి అందని పరిణామం అవ్వడంతో ఏం చెయ్యడానికీ పాలుపోక శ్లేష్మంలో పడ్డ ఈగలా గిజగిజలాడాడు.

"నువ్వింత వెంటనే తిరిగి వచ్చేస్తావనుకోలేదు..."అన్నాడు ఉపోద్ఘాతంలా. తీరా అనేశాక "ఏమిటింత పిచ్చి వెధవలా అన్నాను?" అని మనసులోనే తల బాదేసుకున్నాడు. కానీ అప్పటికే ఉచ్చరించబడ్డ ఆ మాటలు ఫ్రిజ్‌లో పెట్టిన కొబ్బరి నూనెలా ఆ గదిలో గడ్డ కట్టుకుని పోయిన భయంకర నిశ్శబ్దాన్ని చీల్చుకుంటూ పోయి నిశిత చూసిన ఒకే ఒక్క అర్థవంతమైన బాకులా, చురకత్తిలా నిశితంగా ఉన్న చూపు తగిలి, బూమెరాంగ్‌లా తిరిగొచ్చి, రవి ముఖాన్నే ఇన్ని చిక్కని పేడ నీళ్ళు జల్లినట్లైంది.

ఇన్నేళ్ళూ టూర్స్‌లో ఉన్నప్పుడు మాత్రమే అరా పరకా సంబంధాలు ఏర్పరచుకున్నా, తను ఎంతటి వజ్రకుంఠ కాకపోతే ఇలా ఫైరాంలో అమ్మాయితో కామకలాపాలు సాగిస్తూ పెళ్లాం కంట ఏదో ఒకనాడు పడతాడేమోనన్న అనుమానం కూడా రాకుండా ఉంటాడు!?!

రవి ఆలోచనలు ఈ పంథాలో సాగాయే తప్ప, భార్య ఫీలింగ్స్ గురించి ఒక్క క్షణం కూడా వర్రీ అవలేదు. ఏ విషయం అంత పెద్దగా పట్టించుకోకుండా, స్వార్థంతో జీవితపు ఉపరితలంలోనే బ్రతికేసే రవికి తను భార్యని ఎంత లోతుగా గాయపరిచాడన్నది ఊహించడమే కుదరదు, సరిగదా అసలు ఊహించాలనే ఐడియా కూడా అతనికి రాలేదు...

అతనింకా అలా తన పంథాలో ఆలోచిస్తుండగానే, అక్కడే టీపాయ్ మీద పడేసి ఉన్న ఇంటి తాళం చెవుల్ని వంగి, తీసుకుని, నిశ్శబ్దంగా బైటకి నడిచింది నిశిత.

* * *

"ఇక్కడ పిల్లల్తో సహా అందరూ క్షేమమే. అనవసరంగా బెంగ పెట్టుకోకు. ఒక ముఖ్యమైన విషయమై నీతో మాట్లాడాలి. నీ అభిప్రాయం కావాలి. ఓ వారం,పది రోజులు ఉండేలా వెంటనే బయల్దేరిరా, ప్లీజ్!?" కొరియర్‌లో వచ్చిన ఉత్తరం చదువుకున్న జయంతి వెంటనే లేచి లీవ్ లెటర్ రాసి కవర్లో పెట్టి, బీరువా వైపు నడిచింది. చీరలు తీసి, సూట్‌కేసులో వేగంగా సర్దుకుంటున్న ఆవిడ ముఖంలో టెన్షన్...

ఎప్పుడూ హుషారుగా, దస్తాల కొద్దీ ఉత్తరాలు రాసే కూతురు, ఇంత సంక్షిప్తంగా ఒక నోట్ రాసి తనను రమ్మంటుందీ అంటే ఏదో సీరియస్ విషయమే అయ్యుండాలి. ఏమై ఉంటుందబ్బా...???

"కాకితో కబురంపితే..."అన్నట్లు వచ్చి, వాలిన తల్లిని చూస్తూనే, వెయ్యి ఏనుగుల బలం వచ్చినట్లనిపించింది నిశితకి.

తన గుంటలు పడ్డ బుగ్గల్నీ,కళ్ళ క్రింద నల్లటి వలయాల్తో పది లంఖణాలు చేసినట్లున్న ముఖాన్నీ తల్లి నిశితంగా పరిశీలిస్తుంటే ఏమీ జరగనట్లు ప్రవర్తించడానికి విశ్వ ప్రయత్నం కావాల్సొచ్చింది.

స్నానాలు, కాఫీ, టిఫిన్లు అంటూ హడావుడి పడుతున్న కూతుర్ని గమనిస్తూనే "ప్రాబ్లం ఏదో ఉంది. దానికి చెప్పాలనిపించినప్పుడే చెబుతుంది. నేను ఊదర కొట్టకూడదు" అని నిగ్రహంగా ఉండడానికి శతవిధాల ప్రయత్నిస్తోంది జయంతి.

కాఫీ తాగుతుండగా ఇంక కంట్రోల్ చేసుకోవడం నిశిత తరం కాలేదు...

ఈ రెండు వారాలుగా మనసులో జరుగుతున్న సంఘర్షణ బలవంతంగా అణగద్రొక్కి ఉంచిన దుఃఖం, క్రోధావేశాలతో అతలా కుతలంగా ఉన్న నిశిత మనసు, ఫీలింగ్స్-తల్లిని చూస్తుంటే బ్రద్దలైన అగ్ని పర్వతంలా, గండి తెగిన ప్రవాహంలా ఉధృతంగా, ఉప్పెనలా పొంగి పొరలడంతో చాలా సేపు వెక్కి వెక్కి ఏడ్చింది...

భర్తపోయిన తర్వాత, ఈ పదేళ్ళలోనూ, కూతురూ, కొడుకూ ఉండి కూడా ఎవరి మీదా ఆధారపడకుండా స్కూల్లో తన టీచర్ ఉద్యోగం కంటిన్యూ చేస్తూ, స్వతంత్రంగా బ్రతుకుతున్న జయంతికి తెలివితేటలకీ, మానసిక పరిపక్వతకీ కొదవలేదు. కూతురి వీపు మీద ప్రేమగా నిమురుతూ ఓదార్పునీ, స్వాంతననీ అందిస్తూ, ఆమెని హృదయభారం తగ్గేదాకా ఏడవనిచ్చింది...


జరిగినదంతా విని, చేష్టలుడిగినట్లు కూర్చుండిపోయింది జయంతి.

విలక్షణమైన వ్యక్తిత్వం గల భార్యా, ముత్యాల్లాంటి పిల్లలూ, ఉండి ఇలా ప్రవర్తించాడంటే వినడానికి తనకే ఇంత కంటగింపుగా ఉంటే, ఇంక స్వయానా అలాంటి వ్యక్తే తను ఇన్నేళ్ళూ ప్రేమించి, గౌరవించిన తన భర్త అంటే నిశిత మనోస్థితి ఎలా ఉండాలో అలాగే ఉంది..."ఆవేదనగా అనుకుందావిడ.

"మీరిద్దరూ ఆ తర్వాత ఏమైనా డిస్కస్ చేసుకున్నారా? అల్లుడేమంటాడు?"

"నేనేం చేశానో కళ్లారా చూశాక ఇంక మాట్లాడ్డానికేముంది? టేకిట్ ఆర్ లీవిట్ అన్నట్లు ఆ

*(70వ పేజీ చూడండి)*



# ప్రతి చర్య

(67వ పేజీ తరువాయి)

విషయమే ఎత్తలేదు తను. ఎత్తినా ఏమిటి అమ్మా ప్రయోజనం? సారీ అనేస్తే మానేదేనా ఈ గాయం?? ఆ తర్వాత మా ఇద్దరి మధ్యా అసలు మాటలే లేవు.

అదే టేబుల్స్ టర్న్ చేసి చూడు...అలాంటి పరిస్థితుల్లో నన్నే రెడ్ హ్యాండెడ్‌గా పట్టుకున్నాడనుకో? ఇలాగే రియాక్ట్ అయ్యేవాడా? ఏమీ జరగనట్లే ప్రవర్తించి ఉండేవాడా?? ఎంతటి అహంకారం, సిగ్గులేని తనం కాబోతే ఏమీ జరగనట్లు పిల్లలతో హాయిగా ఆడుకుంటాడు. టీవీ చూస్తాడు? నేను వండిన వంట, వడ్డించుకుని శుభ్రంగా తింటాడు. తను జాలీగా,పైలాపచ్చీస్‌గానే ఉన్నాడు...

నాకే రవిని చూస్తేనే రోతగా, కంపరంగా ఉంది. ఆశ్చర్యంగానూ ఉంది. తను మరీ ఇంత మనస్సాక్షి లేని, సిగ్గు మాలిన సగటు మగాడని నాకిన్నాళ్ళూ ఎలా తెలియలేదని..."

"ఆ లావణ్య పైరూంలోనేగా ఉంది. ఒక సంసారాన్ని విచ్ఛిన్నం చెయ్యొద్దని చెప్పి రానా?" అడిగింది జయంతి.

"హుఁ" నవ్వింది నిశిత.

"నీ పిచ్చిగానీ అమ్మా, ఈ లావణ్య కాకపోతే ఇంకో సౌజన్య, లేకపోతే గీత, పద్మ, రాధ...కొన్ని పోయినా తిరిగి సంపాదించుకోవచ్చుగానీ, కొన్ని కుదరవు... వాటిల్లో నమ్మకం ఒకటి. మరింక ఈ జన్మలో రవిని నమ్మలేను.

అన్నట్లు వారం క్రితమే రూం ఖాళీ చేసి వెళ్ళిపోయింది లావణ్య. వెళ్ళే ముందర నా దగ్గరకొచ్చింది. "మీ సంస్కారం నా కళ్ళు తెరిపించింది. చేసింది తప్పని నాకు తెలుసు. క్షమించగల్గితే క్షమించండి" అంది.

"మరి...క్షమించగల్గావా?" ఆశ్చర్యంగా అడిగింది జయంతి.

"తన మీద నాకు కోపం ఉంటే కదా అమ్మా క్షమించేందుకు? అదే చెప్పాను-మీమీద కించిత్ కోపం కూడా లేదు. మీ జీవితం మీ ఇష్టం. మీరెలా ప్రవర్తించారు అన్న దానికి మీరు నాకు ఎటువంటి సంజాయిషీ ఇవ్వాల్సిన అవసరం లేదు. నాకు సంబంధించినంత వరకు నూటికి నూరు శాతం తప్పంతా మా ఆయనదే. నా ఇంట్లో కల్తీ బంగారం పెట్టుకుని, కంసాలిని తిట్టే కుత్సితం నాకు లేదు. సో, మీరు వున్నా, వెళ్ళినా నాకు ఒకటే" అని చెప్పాను.

కూతురికేసి అలాగే చూస్తుండిపోయింది జయంతి.

"ఓసినీ! నా చేతుల్లో పెరిగినా ఆ చిన్ని పాపాయేనా? ఇలా పెరిగి పెద్దదై నాకే కొన్ని జీవిత సత్యాలు చెప్పేంతగా ఎదిగిపోయిందని ఆశ్చర్యంగానూ, గర్వంగానూ ఉంది. వెళ్లి లావణ్యని నాలుగూ అడిగేసి, కడిగేసి వద్దామనుకున్నాను చూడు! నువ్వు చెప్పింది విన్నాక నాకే చిన్నతనంగా ఉంది నిశీ...అయితే ఇంక ఆలోచించడానికేముంది?? నిన్నింత హర్ట్ చేసి కూడా ఏం జరగనట్లు నిర్లక్ష్యంగా ఉన్నాడూ అంటే అతనికి నువ్వేం చేసినా లెక్క లేనట్లుంది. నువ్వు పిల్లల్ని తీస్కుని నాతో వచ్చెయ్యి. తర్వాత డైవోర్సుకి అప్లై చేద్దాం" ఆవేశంగా అంది జయంతి.

చాలాసేపు మాట్లాడకుండా అలాగే కూర్చుండిపోయింది నిశిత...

"ఆ విషయంలోనే నాకు నీ సలహా కావాల్సొచ్చి ఉత్తరం రాశానమ్మా. నేనెప్పుడైనా రవి మనసు కష్టపడితే అపాలజీ వెంటనే చెప్తాను. కానీ తను ఎప్పుడూ చెప్పడు. నేనెంత హర్ట్ అయినా సరే. సారీ అనే మాటే అనడు. ఇప్పుడు ఈ సంఘటనకి అంతేననుకుంటా. కానీ సహనానికైనా హద్దుండాలి. నా వల్ల కాదింక.

నాకూ డైవోర్స్ తీసుకోవడమే ఈ పరిస్థితికి పర్యవసానంలా తోచింది. ఆలోచించగా ఈ చిక్కుముడి విప్పడానికి వేరే మార్గమూ ఉందనిపించింది. నా టైలరింగ్ కమ్ డిజైనింగ్ బిజినెస్‌లో వచ్చేది ప్రస్తుతం పది వేలు. నేనంత కంటే చాలా ఎక్కువే సంపాదించగలను. కానీ నా టైం మొత్తం బిజినెస్‌కే వెచ్చించాలి. పిల్లలింకా చిన్నవాళ్ళు. వాళ్ళు టీనేజర్స్ అయ్యేదాకా నా టైంలో యాభైశాతం పైనే వాళ్ల మీద గడపాలనే దృఢ సంకల్పాన్ని వదిలేసుకుని, వాళ్లని గాలికీ, ధూళికీ లేదా పని వాళ్ల దయాదాక్షిణ్యాలకీ వదిలేసి, బిజినెస్ మీదే నా దృష్టినంతా కేంద్రీకరించలేను. కానీ డైవోర్సంటూ తీసుకుంటే .నా సంపాదన మీద వాళ్లని మంచి లెవెల్లో పెంచలేను. మా ఇద్దరి సంపాదన మీద వాళ్లకిప్పుడు ఇవ్వగల్గుతున్న లగ్జరీలు, కంఫర్ట్స్, అవకాశాలు నేను ఒంటరిగా ఇవ్వలేను. టైం పడుతుంది నేను పైకి రావడానికి.

మమ్మీ! ఇది డబ్బుకి సంబంధించిన ప్రాబ్లం. మనసుకి సంబంధించిన ప్రాబ్లం పిల్లలు...వాళ్లకి వాళ్ల నాన్న కావాలి. పిల్లలే లేకపోయుంటే ఎప్పుడో రవిని చీత్కరించి పారేసి తక్షణం నా దారి నేను చూస్కుని ఉండేదాన్ని. వాళ్లు రేప్పొద్దున పెద్దై, మీకొచ్చిన స్పర్థల మూలంగా మా నాన్న ప్రేమని మాకు కాకుండా చేశావు అని నన్ను దూషించవచ్చు. నాన్న మనతో ఉండాలి అని పట్టు పట్టవచ్చు. రవిని భర్తగా నేను ఒక కోణం లో నుంచి చూస్తే, అతన్ని తండ్రిగా వాళ్లు వేరే కోణం లోంచి చూస్తారు. ఒక నాణానికి రెండు ముఖాలైతే, ఒక వ్యక్తికి బోల్డన్ని...భర్తగా, కొడుకుగా, తండ్రిగా, ఫ్రెండ్‌గా, ఉద్యోగిగా, అన్నగా-ఒకే వ్యక్తి ఈ బంధుత్వాల్లో పలు రకాల బిహేవియర్ చూపిస్తాడు.

ఆ విధంగా నేను చూసే కోణం లోంచి నాక్కనిపించేది నన్నూ, నా ఆత్మాభిమానాన్ని కించపరిచి, నిర్లక్ష్యంగా ఉన్న మనస్సాక్షి లేని భర్త. అలాగే పిల్లలు వాళ్ల కోణం లోంచి చూసేది వాళ్లని అమితంగా ప్రేమించి, ముద్దుగా చూసుకునే తండ్రి. పిల్లలకి తండ్రి లేని లోటు ఎలా తీసుకురాను? చెప్పు???

ఇప్పటికీ సభ్య సమాజంలో కాస్త చులకన భావంతో చూడబడే డోవోర్స్డ్ లేడీస్ లిస్ట్‌లో చేరి. పిల్లల్ని ఒంటరిగా పెంచుకుంటూ రావడం మంచిదా? లేక నాలుగ్గోడల మధ్య లావణ్య రూంలో రవిని చూసిన క్షణంలోనే శవ మర్యాదలు. దహన సంస్కారాలు అయిపోయిన మా సంసార



## ఎక్స్‌పోజింగ్‌కు దూరం

జూహీచావ్లా సినిమాల్లో నటిస్తాను కానీ ఎక్స్‌పోజింగ్ చెయ్యను అని వీరలెవెల్లో స్టేట్‌మెంట్స్ ఇస్తోంది. పిల్ల తల్లిగా మారిన జూహీకి సినిమాల్లో అవకాశాలు రావడమేలేదు. ముసలి హీరోయిన్‌గా ముద్రపడిన జూహీ మాత్రం ఇంకా హీరోయిన్‌గా నటించాలని కలలుకంటోంది. ఇలాంటి ఆలోచనలను విరమించుకుని, జూహీ కూతుర్ని నటిగా తీర్చిదిద్దే ప్రయత్నం చేస్తే మంచిదని స్నేహితుడు షారూఖ్, బాలీవుడ్ నిర్మాతలు జూహీకి సలహా ఇచ్చారుట. *(నిజంగా మంచిసలహానే!)*

బంధంలోనే ఉంటూ నా బ్రతుకు నేను బ్రతకడం మంచిదా? నువ్వే చెప్పమ్మా?"

"మరి ఏమీ జరగనట్లు మునుపట్లా ఉండగలవా?"

"రవి నుంచి మానసికంగా డైవోర్స్ తీసేసుకున్నాను. తననింక నేను గౌరవించనూ లేను, ప్రేమించనూ లేను. తనెలా వున్నా, ఏం చేసుకున్నా, ఎందరితో తిరిగినా నాకెటువంటి సంబంధమూ లేదు. కేవలం నా పిల్లలకి తండ్రి తప్ప నాకింకేమీ కాడు. నేనెంతగా ప్రేమించగలనో అంతగానూ ద్వేషించగలనని రవికి తెలుసు.

పిల్లలిద్దర్నీ ఆరోగ్యకరమైన వాతావరణంలో చక్కగా పెంచాలన్నదే నా ధ్యేయం. "డైవోర్స్ ప్రాబ్లమ్స్ కొన్నింటిని అది సాల్వ్ చేసినా, వేరే రకమైన ప్రాబ్లమ్‌కి కారణమవుతుంది" అని ఓ వ్యాసంలో చదివాను. ముందర బాగా చదువుకుని, ర్యాంకుల్లో వస్తున్నా నా పిల్లల కోసం డబ్బు సంపాదించాలనే ఆర్తితో, తపనతో క్రొవ్వొత్తిలా కరిగిపోతూ నా ఆరోగ్యాన్ని, మనశ్శాంతినీ పణంగా పెట్టి, డబ్బు సంపాదించే యంత్రంలా మారిపోయి, నా పిల్లల ఆలనా పాలనా చూడలేకుండా ఐపోవడంలో అర్థం లేదు.

పిల్లల ఎదురుగా అంతా నార్మల్‌గా ఉన్నట్లు ఉన్నా వాళ్ళు లేనప్పుడు రవి ముఖం చూసే ప్రసక్తే లేదు. నా భర్త అనుకున్నప్పుడు చాలా ఎదురు చూస్తాను, ఆశిస్తాను. నాకేం కాడు అనుకున్నాక, రవికీ, దారిన పోయే దానయ్యకీ నా దృష్టిలో తేడానే లేదు.

సో...తన మీద నాకు కోపం, కక్ష ఏమీ ఉండవు. ఇక నుంచి నా జీవితానికి పిల్లలూ, వాళ్ల భవిష్యత్తు కేంద్రబిందువులు. ఆ తర్వాత నా బిజినెస్. ఇప్పట్లో పిల్లల మీదా, ఇంకో ఐదారేళ్లలో నా బిజినెస్ మీదా దృష్టి కేంద్రీకరించి పైపైకి తారా పథంలోకి దూసుకుపోతాను మమ్మీ...చూస్తుండు..." భవిష్యత్తు మీది విశ్వాసంతో తన బంగారు కలలు ఇచ్చిన ప్రేరేపణతో నమ్మకంగా, స్థిరంగా అంది నిశిత.

"నీకా ఆత్మస్థైర్యం, మనోబలం, పట్టుదలా ఉన్నాయన్నీ. నాకు తెలుసు నిశీ. నిన్ను నా కూతురని చెప్పుకోడానికి గర్వంతో పొంగిపో తున్నానురా. కానీ, నిన్నింత క్షోభ పెట్టిన వాణ్ణి పల్లెత్తు మాట అనకుండా, దండించి నిలదీయ కుండా వదిలేయడం నాకు నచ్చలేదు" అంది జయంతి. ఎంతైనా తల్లిప్రాణం-గుండె మంట...

"దండించకుండా వదిలిపెడతానని ఎవరన్నారమ్మా? రవి ప్రేమగా చూసుకునే కూతుళ్లిద్దరికీ ఇరవైయేళ్ల వయసులో, అవగాహన పెరిగినపుడు వాళ్ల నాన్న ప్రవర్తన గురించి అంతా చెప్పి, బండెడు గడ్డి పెట్టించి, తల వంచుకుని పశ్చాత్తాప పడేట్లు చెయ్యకపోతే నా పేరు నిశిత కాదు" రోషంగా అంది.

"అవును 'మరి...ప్రతి చర్యకీ సరియైన, వ్యతిరేకమైన ప్రతిచర్య (ఈక్వల్ అండ్ ఆపోజిట్ రియాక్షన్) ఉంటుందన్నది అక్షరాలా ఋజువైన సిద్ధాంతం కదా" అనుకుంది జయంతి, కూతురి నిర్ణయాల్ని అన్నింటినీ మనస్ఫూర్తిగా ఆమోదిస్తూ హర్షిస్తూ...

❁

